ఊహించని మలుపులు

నా జీవితం చాలావరకు చంద్రంతోనే గడిచిపోయింది. చంద్రం నా పాఠశాలమిత్రుడు. ఒక్కఊరిలో ఒకేబళ్ళో ఒకేబెంచి మీద కూర్చుని చదువుకున్న వాళ్ళం. నేను ఫస్టు ఫారం చదువుతున్నప్పుడు, చంద్రం వాళ్ళ నాన్నగారికి మా ఊరు ట్రాన్స్‌ఫర్ అయింది. చిత్రతనుయిన పరిస్థితుల్లో చంద్రంతో నాకు పరిచయమైంది, ఆ కొద్ది పాటి పరిచయమే మా యిద్దరి హృదయాల్లో ఒకరిపై నొకరికి ఏదో అభిమానం జనింపజేసింది. చివరకది స్నేహితులతగా మారి మా యిద్దర్నీ గాఢంగా బంధించివేసింది. చివరకది ఎంతవరకు పరిణమించిందంటే కళ్ళు క్షణకాలము విడిఉండలేక పోయేటంత వరకు. అన్న ఒక్కటే శరీరాలు వేరు. నిజంగా జీవితంలో అటువంటి స్నేహితుణ్ణి పొందినందుకు నేనెంతో అదృష్టవంతుణ్ణని మురిసిపోయాను.

మేమిద్దరం ఇంటర్మీడియెట్ చదువుతుండగా మా యిద్దరి జీవితాల్లోకి రజని ప్రవేశించింది. రజని చంద్రం మేనత్త కూతురు. ఆ అమ్మాయిని చంద్రంకిచ్చి వివాహం చేయాలని పెద్దలు నిశ్చయం చేశారు. చంద్రం కూడా అందుకు ఆమోద ముద్ర వేశాడు. అంగీకారం తెలిపే ముందు కూడా చంద్రం నన్ను అడిగాడు. అందుకు ప్రేమంగా చేసుకోమన్నాను రజనిని. రజని విచిత్రమైన స్త్రీ—పట్టి అమాయకురాలు—కాస్తో మరీ చనువుగా ఉండేది. ఆదివారాలలో నేను చంద్రం యింటికి వెళ్ళినప్పుడు, అప్పుడప్పుడు నేను వెళ్ళేటికి చంద్రం యింట్లో ఉండే వాడు కాదు. ఆ సమయంలో రజని నేనూ, తరిసి ఏ కార్యాలమో, చెప్పో, ఆడుతూ కూర్చుండేవాళ్ళం. చంద్రం స్నేహంలో రజని. స్నేహంలో ఏమీ వ్యత్యాసం లేక పోయేది. ఆ విచిత్ర స్నేహానుభూతికి పర్యవసానంగా చంద్రం స్నేహం నన్నగిల్లి పోయింది. అదివరకటిలాగా అతికోసం మాయింటికి వచ్చే వాడల్లా మానేశాడు. నే వెళ్ళితే కలిసేవాడు నేను వాడి యింటికి వెళ్ళగానే నన్ను సంతరించకుండా మెల్లిగా బయటకు జారుకునేవాడు. నా బలవంతంమీద చంద్రం నాతో మాట్లాడుతున్నాడని నాకు స్పష్టంగా తెలిసిపోయింది.

కాలేజీలో నుండి మరో కాగితం చిరిగిపోయింది. చంద్రం నాతో కలవడం మానేశాడు. చంద్రంతో నాకలాగేయంగా కలిగిన పరివర్తనకు నేనాశ్చర్యపోయాను అయినా చంద్రం కనిపించినప్పుడల్లా పలకరించకుండా ఉండలేక పోయేవాడి. చంద్రం మాత్రం కేర్ లెస్‌గా నన్ను చూసి చూడనట్టుగానే వెళ్ళిపోయేవాడు. కామప్రేమతో బాధపడేది ఒక రోజు చంద్రమను నిలదీసి అడుగుదామనుకున్నాను. అసలు నాతో ఈ ముఖాభావం ఎందుకని? కాని ఊరుకున్నాను

ఆ తరువాత నేను చంద్రం యింటికి వెళ్ళడము చాలావరకు మానివేశాను. రజనితో కూడా మాట్లాడడం మానివేశాను. ముగ్గురి మధ్య ముఖ్యంగా నాకు చంద్రంకు మధ్య చెలరేగిన తుఫానుకు చాలామంది ఆశ్చర్యపోయారు. అక్కడి కెళ్ళినా నేను ఒంటరిగానున్నాయి పోయాను. ఎందరో ఎన్నోరకాలుగా అడిగారు. నేనెవరికీ అసలు విషయం చెప్పలేదు. వాడికాస్త పనుండి నాతో తిరగడం లేదని సమర్థించే వాడిని

ఆ సంవత్సరం అలా గడిచిపోయింది. రిజల్టు వచ్చాయి. చంద్రం, నేనూ ఫస్టుక్లాసులో పాసయ్యాము. రిజల్టు వచ్చిన రోజు కూడా చంద్రం నాదగ్గరికి వస్తాడేమోనని ఎంతో నిరీక్షించాను కాని నా ఆశ అడియాసయింది. ఆ తరువాత ఆర్థిక ఇబ్బందుల వలన ఇద్దరమూ పై చదువులకు వెళ్ళలేదు చాలా రోజులదాకా ఇద్దరము దూరంగానే ఉండిపోయాము

చంద్రం పోస్టల్ డిపార్ట్‌మెంటులో ఏదో అప్పయి చేశాడని మా అన్నయ్య నాతో చెబితే నేనుకూడా అప్లయి చేశాను. మార్కులు తక్కువ ఉండడం వల్ల నేను సెలెక్టు కాలేకపోయాను. చంద్రం సెలెక్ట్ అయ్యాడు ట్రెయినింగ్‌కు రమ్మని ఆర్డరు వచ్చాయి చంద్రం ట్రెయినింగ్‌కు వెళ్లిపోయాడు వెళ్లే ముందరయినా నాతో చెప్పి వెళ్లుతాడేమో నను కున్నాను. కాని అదేం జరుగలేదు. విషయం ఇంత దూరంగా పరిణమిస్తుందని అనుకోలేదు నేను.

చంద్రం నా కళ్లకు దూరమయ్యేసరికి నాకు ఒక్కసారి విరక్తి పట్టయింది నెలకో ఒక కార్డు ముక్క రాసి పారేశాను. కాని దానికి చంద్రం జవాబు వ్రాయలేదు అయినా నేను చంద్రం యింటికి వెళ్ళి చంద్రం గురించి పరామర్శిస్తుండేవాడిని. రెండు నెలల తరువాత చంద్రం దగ్గర్నుండి ఒక ఉత్తరం వచ్చింది నేను సంభ్రమాశ్చర్యాలతో ఉత్తరం విప్పాను

శేఖరం!

నీ విలా నాతో ఉండి నా కళ్ళల్లో దుమ్ము కొడతానని నేను ఊహించలేదు. మిత్రుడివిగదా అని రజనితో అంత చనువుగా ఉండనిచ్చాను కాని నన్ను మోసంచేసి రజనిని నీవిలా వలలో చిక్కించుకుంటావని అనుకోలేదు మొట్టమొదలు అటువంటి నిశ్చయమయిన ఊహ వచ్చినందుకు నా మనస్సును నేనే నిందించుకున్నాను కాని అది నిజమే అయింది నేను లేనప్పుడు మీరు ఇంట్లో కాలక్షేపం, చదువు ఆడుకోవడం ఆటమధ్యలో ఒకరి స్పర్శ మరొకరికి తగిలేటటు ప్రవర్తించడమూ ఇవన్నీ నా హృదయంలో నీపై అమితమైన ద్వేషాన్ని జనింపజేశాయి అభిమానం దెబ్బతిన్నది. నా అంతర్యంలో తీవ్రమయిన సంఘర్షణ జరిగింది. అలజడి చెలరేగింది అప్పటివరకు ఒక నిర్ణయానికి ఒస్తిశాలి పాయానికి కాని నేను చివరికి ఆ నిర్ణయానికి వచ్చాను, అదే నీతో విడిపోవడం—అన్ని విధాల సమంజసమనిపించింది. రోజు రోజుకూ రజనికి నీకుమధ్య అనురాగం ఎక్కువవుతున్న కొద్దీ నాలో ఈర్ష్యాగ్ని జ్వాలలు నన్ను దహించివేయసాగాయి. అందుగురించి నీతో విడిపోవాల్సి వచ్చింది. అర్థం చేసికో ఇంతకంటే ఎక్కువేమి వ్రాయదలచుకోలేదు —ఇట్లు, చంద్రం.

ఉత్తరం చదవగానే నా వళ్ళంతా లో అరం కాలేదు నాకు. చంద్రం అమాయకుడు గోరంతదాన్ని కొండంతగా చేసికొని మనస్సు పాడు చేసుకున్నాడు. లేనిపోని అనుమానాలు తెచ్చి పెట్టుకున్నాడు నా మీద. వెంటనే చంద్రానికి ఒక ఉత్తరం వ్రాశాను. చంద్రం!

ఇన్ని సంవత్సరాలుగా నాతో స్నేహం చేసి ఇదా నువ్వర్థంచేసుకున్నది నన్ను? రజని, నా విషయంలో నీవు

శ్రీ కృపా

ఇంత నీచంగా ఊహిస్తావని నేననుకోలేదు నిజంగా చెప్పాలంటే రజని మీద నా కెటువంటి అపవిత్రమైన ఉద్దేశంలేదు సందేహం లేదు నేను రజనిని ప్రేమిస్తున్నాను కాని ఎలాంటి దురభిప్రాయంతో ప్రేమించడంలేదు, నీవు నాకెలా స్నేహితుడివో—రజనికూడా నా కలాగే స్నేహితురాలు అంతేగాని ఆమె విషయంలో నే నెన్నడూ చెడుగా తలంచలేదు. రజనికీ నాకు మధ్య ఉన్న రాగానుబంధాన్ని ఏమని ఉద్చరించాలో తెలియడం లేదు.

నీవు వివాహం చేసుకోబోతున్నావని తెలిసికూడా నే వటువంటి పని చేస్తానని నీవు ఎలా ఊహించ కలిగావు చంద్రం! మీ యిద్దరి మనస్సులు విడదీయడం నా కిష్టమా? విడదీస్తే నాకేం లభిస్తుంది? అలా చేయడంలో నాకు రవంతయినా సంతోషం కలుగదు మీరిద్దరు చిలకా గోరింకాల్లా అన్యోన్యంగా ఉండడం కంటే నాకాశ్చర్యవలేంది వేరొకటి లేదు.

బాగా ఆలోచించుకొని ప్రత్యుత్తరం వ్రాయి. ఒక్కసారి నీకళ్ళ ముందున్న చీకటి తెరను తొలగించి వెలుగులోకిరా! అప్పుడే నీకు తెలుస్తుంది అసలవరంగా లేనిపోని అపోహలు తెచ్చుకొని మనస్సు పాడుచేసుకోకు, ఆ నాబు వెంటనే రాస్తావు కదూ! ఉంటాను సెలవు —

ఆ తరువాత వారం రోజులకుచంద్రం దగ్గర్నుండి మరో ఉత్తరం వచ్చింది "శేఖరం!—నీ వింత విశాల హృదయుడవని ఇంత ఉన్నత భావాలు కలవాడవని తెలిసినందుకు నిన్ను నా హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను నిన్నటితో ఇన్ని రోజులుగా నా మనస్సుకు అడ్డంగా ఉన్న చీకటి తెర తొలగిపోయింది ఈ రోజు నేనెంత సంతోషంగా ఉన్నానో వ్రాయలేక పోతున్నాను. ఇక్కడ మా ట్రెయినింగు అతి చురుకుగా సాగుతున్నది ఇంకో నెలయితే ట్రెయినింగు అయిపోగలదు. ఆ తరువాత ఎక్కడ పోస్టు చేస్తారో తెలియదు. రజనికి నా జ్ఞాపకములు తెలుపవలసింది.

జవాబు తొందరగా వ్రాయగలవు.—నీ చంద్రం."

అనుమానాలలో అపోహలతో,నిండిన చంద్రం మనస్సును మార్చి నానిని నా మనస్సు ఎంతో ఉప్పొంగి పోయింది. ఆ తరువాత మా యిద్దరి మధ్య ఉత్తరాలు అతివేగంగానడిచాయి ఉత్తరాలద్వారా హైదరాబాదులోని, ఎన్నో విచిత్ర సంఘటనల గూర్చి వింత వింత విశేషాల్ని గూర్చి తెలిపేవాడు చంద్రం అదేరోజులో నాక్కూడా సంబంధాలు చూస్తున్నారని తెలిపేవాడు. "నీవు రజనిని పెళ్ళి చేసుకోవాలి! అప్పుడేకాని నా ఆత్మకు శాంతి ఉంటుంది అంటూ పమిట నోట కడ్డంగా పెట్టుకొని విలపిస్తున్న రజని చేతిని నా చేతిలో పెట్టి ఇదే నా చివరి కోరిక" అంటూ నా ముఖంలోకి చూశాడు అశగా.

కాని నా హృదయంలో అగ్ని పర్వ

(మిగతా రేవ పేజీలో)

బాలానందం: రెండు సోవియట్ టుమ్రీలు

ఎదుగుతున్న అర్విదాస్

ఒకరోజున అర్విదాస్ టేబిల్ క్రిందకి దూరి ఆడుకుంటున్నాడు. కొంతసేపయాక అట ఎత్తి కట్టి టేబిల్ కిందనుండి బయటికి రావడానికి ప్రయత్నించాడు ఆశ్చర్యం! టేబిలు వాడి నెత్తి మీద ఒక దెబ్బకొట్టింది

"ఏమటది! నాతో ఎందుకు పోట్లాడుతున్నావు? అని వాడు కోపంగా అడిగాడు

ముసలి టేబిలు చిరు నవ్వు నవ్వింది. అర్విదాస్ ఒకసారి లేచి టేబిలుకు తన తలతో గట్టిగా దెబ్బ కొట్టాలనుకున్నాడు కాని లేవగానే మళ్ళీ టేబిలు వాడి నెత్తిమీదకొక దెబ్బ గట్టిగా వేసింది.

అర్విదాస్‌కు భయం వేసి, కేలు చతికిలబడి పడడం మొదలు పెట్టాడు.

టేబిలు వాడివేపు చూసి "ఎందుకయ్యా ఏడుస్తున్నావు? నువ్వుయిన్నాడు పెద్దవాడివయాక క్రిందటి పడాది నా క్రిందనుండి నడిచి వెళ్ళ గలిగేవాడివి నువ్వు పొడుగు ఎదగడం నా తప్పా? నువ్వు యింకా ఎదిగితే నేను నీమీద కాళ్ళవరకే వుంటాను కాని నా జీవితాంతం యిలాగే వుంటాను" అన్నది ఎదగని టేబిలు వేపుచూస్తే అర్విదాస్‌కు విచారమేసింది. వాడు కళ్ళు తుడుచుకుని "ఇప్పుడు నన్నేం చెయ్యమంటావు? అని అడిగాడు.

పిచ్చివాడా ఆ మాత్రం తెలీదూ? క్రిందికి ఎలావచ్చావో అలాగే కొంచెం వంగి బయటికి వెళ్ళిపో అంది టేబిలు.

అర్విదాస్ టేబిలు క్రిందనుండి బయటికి వచ్చేశాడు.

* * *

అద్దంలో ఖడ్గమృగం

ఆనగనగా ఒక ఖడ్గమృగం వుండేది. అందరినీ వెక్కిరించడం దానికి సరదా.

"గూనివాడు గూనివాడు" అని ఒంటెను వెక్కిరించింది

"పైన గాలి ఎలాగుందయ్యా" అని జిరాఫీని అడిగేది

"ఓహో! లొంజాంగాడు— ఏ దినీ తోక ఏదినీ తొండం" అని ఎనుగును. వెక్కిరించింది

"అది నన్నెందుకు వెక్కిరిస్తూంది? నాతోకకూడా తొండానికి భేదం లేదా?" అని ఆశ్చర్యపోయింది ఏనుగు

"ఏం నేను చిలారంగా వున్నానా? నాకు రెండు మూపురాలున్నప్పటికీ నేను అందంగానేవుంటాను. అంటూ ఒంటె చిరాకుపడింది. "దానిసంగతి అడగకోరేం? నా నెలా గున్నదో అది ఒకసారి చూసుకుంటేసరి" అన్నది జిరాఫీ.

ఈ ముగ్గురు మిత్రులు ఒక అద్దం సంపాదించి ఖడ్గమృగం వద్దకువెళ్ళాయి ఖడ్గమృగం అప్పుడు నిద్రపోతుంది వెక్కిరిస్తూంది

"నీ కాళ్ళకు వెంట్రుకలు లేవేమే? ఎవరు లాగేశారు? నువ్వు పక్షిగదా ఎగర లేవేమి?" అని అడుగుతూంది.

"ఇదిగో ఇటుచూడు నువ్వునిజంగా అందమైన దానివనుకుంటున్నావా?"అని అడిగింది ఒంటె, ఖడ్గమృగాన్ని

"అహా కాళ మరేమిటి అందిగట్టిగా ఖడ్గమృగం.

"ఇదిగో ఒకసారి నీ మొహం ఇందులో చూచుకో" అని ఏనుగు దాని చేతికి అద్దాన్నియిచ్చింది.

ఖడ్గమృగం అద్దం చూచుకుని పకపక నవ్వింది. "హా,హా,హా హా, ఎవరిది యింత విశారంగావుంది. నా వేపు ఎందుకలా చూస్తూంది? దాని ముక్కు మీద ఏమిటాకొమ్ము?" అంటూ అది అద్దంలో తన మొహం చూసుకుని నవ్వింది అది తెలివితక్కువ మొద్దు అని ఒంటెకూ ఏనుగకూ జిరాఫీకి జాగా రమయింది.

(మిగతా రేవ పేజీలో)



యేలేశ్వరంవద్ద త్రవ్వకాలలో బయటపడిన ఒక సమాధి దృశ్యం. ఇందులో రెండు అస్థిపంజరాలు ఒక దానిపై మరొకటి ఉన్నాయి. ఈ లాంటి సమాధి ఇండియాలో మరెక్కడా ఇంతకు ముందు బయట పడలేదని చరిత్రకారులు. పురావస్తు నిపుణులు పేర్కొంటున్నారు.

చిగురించిన విలువలు

(శివ పేజీ తరువాయి)

పడవేసి. ప్లేటులో మిగిలిన జిలేబి చుట్ట తీసుకో బోతుంటే—" ఇదీ నా కోటా ఓయ్!" అన్నాడు మధు.

"అత్తయ్యా—మరి నా కేదీ!" అంటూ గోపీ గునిశాడు.

"నీకెక్కడ దేశాను గోపీ!....కోళ్ళకూడా తెచ్చి పెట్టింది.....నీ కూడా వుంచాలే తెస్తాను లెండు" అంటూ జానకమ్మ వెళ్ళి పోయింది

"అద్దరికి కథ .... ఏం నా నా. ఏమంటూన్న ?"

"ఏమిటి నీ ముఖం ?"

"నా ముఖం కాదు నా నా !.... ఆ కోళ్ళకూడాడిగారు నీ కోసం జిలేబిలు తెచ్చి పెట్టింది.....అవునా ?" కడుపొమ్మలు ఎగరేస్తూ అన్నాడు గోపీ.

"ఏడ్చావులే నోర్ముయ్....ఎవరన్నా వింటే ఏమనుకుంటారు....హు నోరు కాస్త సంభాళించుకో."

"పోన్లే, నేను సంభాళించుకుంటాను, నా నా ! నువ్వు గుభాళించిపో," అని కన్నుగిలికాడు గోపీ

"ఇతరులి; అలా అనుకోడం పాపం గోపీ !" అన్నాడు మధు.

"అవునవును....ధర్మోపన్యాసాలు చేయడమే ఇలాంటి వాటికి మంచిది నా నా .... కాని" అన్నాడు గోపీ విలిగా.

"నీవు పొరబడు తున్నావు గోపీ!.... ఆమెమీద నాకు చెడ అభిప్రాయంలేదు."

"నీకు లేకపోవచ్చు .... ఆమెకు పరిపూర్ణంగా ఉంది నీ మీద."

"ఏమిటి....చెడ్డ అభిప్రాయమా?...." నవ్వాడు మధు.

జానకమ్మ గదిలోకి రావడంవల్ల ఆ సంభాషణ ఆగిపోయింది. ఆమె చేతిలోంచి జిలేబిప్లేటు అందుకొని గోపీ తింటూ "ఏం నా నా, సినిమాకు వెడదామా—సరోజ వచ్చాక" అన్నాడు.

"ఇవ్వాళ కాదులే....మా డ్రైవర్ ఇంటికి వస్తానని మాటిచ్చాను."

"రేపు పోవచ్చు లెద్దూ—మీ డ్రైవరింటికి...."

"అంతగా అయితే నీవూ సరోజా పొండి" అన్నాడు మధు

"పోనీ, అత్తయ్యా—నీవు కూడా నా నా?" అన్నాడు గోపీ.

"ఏమిటి—అత్త అల్లుడూ ప్రయాణమవుతున్నారు"అంటూ సరోజ స్కూలు నుంచి వచ్చింది.

"పిక్చర్‌కి సరోజా !....మీ అన్నయ్య రానంటున్నాడు. మనం ముగ్గురంపోదామంటున్నా."

"ఏం మా—వెడదామా ?" అంది సరోజ ముద్దుగా.

"పరా—వెళ్ళమంటారా?" మధును ప్రశ్నించింది జానకమ్మ.

"పో నీ నీకు వెళ్ళాలని లేక పోతే నా నా ! నీవు కూడా వెళ్ళనియ్యమ్మా !"

"ఏదో ఆలోచిస్తున్నట్టు ముఖం పెట్టి "సరే – తొందరగా తయారు కామ్మా పోదాం" అంది జానకమ్మ

"ఓ–నా దెబ్బ నెవు" అంటూ సరోజ గబ్బరున గదిలోకి వెళ్ళింది జానకమ్మ కాళ్ళ గ్లాసులు ప్లేట్లు తీసుకు వెళ్ళి పోయింది.

మధు బట్టలు మార్చుకొని "సరే— నేను వెళ్తాను గోపీ... నీ దగరడబ్బుంటాటెక్కెట్లకి" అన్నాడు మధు.

"మొన్నేగా— ఇంటి దగ్గరి నుంచి మనియార్డర్ వచ్చింది...." క్రాప్ దువ్వుకుంటూ అన్నాడు గోపీ.

"ఓ–కే అంటూ వెళ్ళి పోయాడు మధు.

"అద్దమేది గోపీ!" అంటూ సరోజ గదిలోకి వచ్చింది.

"అవును గాని సరూ, మీ అమ్మ కూడా బయలుదేరుతున్నదే" !

"ఏం వస్తే ? " కొంచెంగా చూసి అంది సరోజ.

"మనం ఫ్రీగా ఉండకుండా మీ అమ్మెందుకు మధ్యే".

"అవసరం కనుకనే .... నీ పిచ్చిగాని పరాయి వాడితో సినిమాకు పంపడానికి ఎవరొప్పుకుంటారు ?"

"ఏమిటి.... నేను పరాయివాణ్ణా— నాతోయే అల్లుణ్ణి...."

"లాలు—లాలు....ఎవరైనా నవ్వి పోతారు."

"ఎందుకేం?....నేనేం తప్పన్నాను!"

"తప్పే—ఒప్పే .... అదంతా నాకు తెలియదు.... పెళ్ళి అయిందాకా మనం పరాయి వాళ్ళమే." నవ్వుతూ అంది సరోజ కటుకువ.

"ఆ భగవంతుడినైనా అర్థం చేసుకో వచ్చునేమో కాని ఈ ఆడవాళ్ళను అర్థం చేసుకో లేరా బ్రదర్ గోపీ !" పోజు పెట్టి అద్దంలో చూసుకుంటూ అన్నాడు

"మీ మొగాళ్ళంతా పెద్ద అరం అవుతున్నట్టు....ముందు ఆ అద్దమిద్దూ!"

"తీసుకో" అంటూ అద్దం అందివ్వబోతుంటే సరోజ చెయ్యి జారింది తీసుకోడానికి. గోపీ ఆమె చెయ్యి పట్టుకొని దగ్గిరకు లాక్కున్నాడు.

"వదులు నా నా....అందుకే ఒంటరిగా నీ దగ్గరకు రాగూడదు" అంటూ సరోజ చెయ్యి విడిపించుకొని అద్దం లాక్కొని గదిలోంచి తూరీగలా పారిపోయింది.

* * *

అబ్రహాం మధు కోసమే ఎదురు చూస్తున్నట్టు డ్రాయింగ్ రూంలో కూర్చున్నాడు సిగరెట్ పొగవదులుతూ. గుమ్మంలో మధును చూడగానే ఎగిరి గంతేసినంత పనిచేసి "హలో మిస్టర్ మధూ!" అంటూ కరచాలనం చేసి "రావేమో ననుకున్నాను.... కూర్చో" అన్నాడు.

"వస్తానని మాటిచ్చిన తరువాత రాకుండా ఎలా ఉంటాను" అంటూ మధు కుర్చీలో కూర్చుని కొత్తదనం ఫీలవుతున్నట్లు కనిపించకుండా గదంతా కలియ చూస్తున్నాడు, అది ఒక సామాన్యమైన డ్రైవర్ ఇల్లులాగా లేదు. డ్రాయింగ్ రూంలో అరిదైన ఫర్నిచర్, గోడలకు సినిమాతారల బొమ్మలు, శిలువపై ఉన్న ఏసుక్రీస్తూ, ప్రకృతి దృశ్యాల చిత్రాలు చక్కగా అమర్చబడ్డాయి.

"వచ్చా!" అని పిలిచాడు అబ్రహాం.

"ఏమిటి డాడీ!" అంటూ వచ్చి డ్రాయింగ్ రూంలోకి వచ్చింది ఆమెను చూసి మధు ఓపలేక అప్రతిభుడై పోయాడు. ఆమె కూడా అదేస్థితి పొందినట్టు అబ్రహాం గుర్తించాడు.

"మా పెద్దమ్మాయ్ మిస్టర్ మధూ! ....ఇక్కడో ఫరంలో పనిచేస్తున్నది.... ఇతను మధు — మా కండక్టర్" అని అబ్రహాం ఇద్దరికీ పరిచయం కలిగించాడు.

"ఇదిగో ఒకసారి నీ మొహం ఇందులో చూచుకో" అని ఏనుగు దాని చేతికి అద్దాన్నియిచ్చింది.

ఖడ్గమృగం అద్దం చూచుకుని పకపక నవ్వింది. "హా,హా,హా హా, ఎవరిది యింత విశారంగావుంది. నా వేపు ఎందుకలా చూస్తూంది? దాని ముక్కు మీద ఏమిటాకొమ్ము?" అంటూ అది అద్దంలో తన మొహం చూసుకుని నవ్వింది అది తెలివితక్కువ మొద్దు అని ఒంటెకూ ఏనుగకూ జిరాఫీకి జాగా రమయింది.

"ఏమిటో .... నా మీద ఎలాగైనా నెవంచేసి అపిషియల్స్‌కు రిపోర్టు చేయాలని తహతహలాడు విడుతున్నాడు. ప్రాడుస ఆయన వేసుకున్న ప్లాను అయినకే బెడిసి కొట్టింది." అన్నాడు మధు.

పద్మ ప్లేటులో మూడు కప్పుల్లో టీ, కేక్ బిస్కెట్లు తెచ్చి టీ పాయ్ మీద పెట్టింది ఒడుపుగా పమిట జారుకొని మళ్ళీ సర్దుకొని ప్రేమగంట మధునుచూస్తూ తీసుకోండి" అంది

"మధు చాలా మంచివాడు పద్మా! ....వెరీ సిన్సియరుగా ఇన్ హిజ్ డ్యూటీస్ ....ఎవరినీ తెక్కచేయడు" అన్నాడు అబ్రహాం.

"ఊఁ! అంత సిన్సియరా" అన్నట్టు పద్మ చూపులో వ్యక్తమైంది మధుకు

"మనం సిన్సియర్‌గా మన డ్యూటీ చేస్తున్నప్పుడు ఒకరికి భయపడాల్సిన అవసరం ఏముంది చెప్పండి" అన్నాడు మధు

నువ్వు చెప్పింది నిజమేమిస్టర్ మధూ! కాని నలుగురూ నడచిన త్రోవను పోవడం మంచిది కదా! ప్రతి కండక్టరు ఏదో విధంగా ఎప్పుడో ఒకప్పుడు ఇన్‌స్పెక్టర్లకు అంతో యింతో ముట్టజెప్తుంటారు. నీ మూలంగా అదివాళ్లకు దొరకనప్పుడు సహజంగా నీమీదవాళ్లకు గురుగా ఉంటుంది.

"ఉండనివ్వండి మిస్టర్ అబ్రహాం.... అంటుకని నేను ఆర్. టి. సి ని మోసగించలేను దర్జా ఈజీ ఎగ్జిస్టెన్సు మైకాన్స్ అంటూ మధు టీ తప్పక అందుకోబోతుంటే పద్మ తనే అందివ్వబోయి చేతులు కలిపింది. పద్మ అదేమీ పట్టించుకోనట్టు తను కూడా ఒకప్పు అందుకొని చెదరులదగ్గర పెట్టుకుంటూ నిండైన మధు విగ్రహం వంక ఓరగా చూసింది అబ్రహాంటో కాగేసి "మరచి పోయాను. టైప్ మినిట్సులో వచ్చేస్తాను మధూ— అర్జంటుగా పక్కవీధిలోకి వెళ్ళిరా నాని....మీ ఇద్దరూ మాట్లాడుతూ ఉండండి...." అంటూ చరచర వీధిలోకి వెళ్లాడు కొన్నిక్షణాలు గదిలో మౌనం పరచుకుంది మధు పాంట్ జేబులోంచి సిగరెట్ పెట్టి అగ్గిపెట్టి తీసి "మీకేం అబ్జక్షన్ లేదుగా"అన్నాడు. పద్మ నవ్వి అతని చేతిలోంచి అగ్గిపెట్టి తీసుకొని అతని సిగరెట్ ముట్టించింది ఆమె నవ్వి నప్పుడు చెక్కిళ్ళపై పడిన సొట్టల్ని, కవ్విస్తున్నట్టున్న ఆమె చూపుల్ని తట్టుకోలేనట్టుగా ఫీలవుతున్నాడు మధు.

"రండి—కూగదు చూద్దురుగాని" అంటూ పద్మ లేచింది. మంత్ర ముగ్ధుడైనట్టు మధు ఆమెను అనుసరించాడు పద్మ అతని ప్రక్కగా నడుస్తుంటే ఇద్దరి భుజాలు రాసుకున్నాయి. ఆమె ఏమనుకుంటుందోనని మధు కాస్త కంగారు పడ్డాడు గాని పద్మ అదేమీ పట్టించుకోనట్టే నడిచింది. మధు మనస్సు విల విల లాడిపోయింది

ఓ కుర్చీలో కూర్చుంటూ మధు గదంతా కళ్ళతో చుట్టివేశాడు. మెర్క్యురీ లైటు శాంతిలో గోడలకు రకరకాల పోజుల్లో అర్ధనగ్నంగా ఉన్న అందగత్తెల చిత్రాలు, ఒక చోట పద్మ-ఆమె చెల్లెలు కలిసున్న ఫోటో, మరోచోట విరహిణిలా ఉన్న పద్మ ఫోటో మధు మనస్సును అల్లరి పెడుతున్నాయి. ఓ పక్కగా దోమతెర కట్టిన గోడ్రెజ్ మంచము, దానికి దగ్గరలో ఫ్యాను, ఓమూలను డ్రెస్సింగ్ టేబిల్, పెద్ద అద్దమూ, వీటన్నిటినీ మించి పద్మ ఎదురుగ్గా కనిపించడం అతణ్ణి సమ్మోహితుణ్ణి చేస్తున్నాయి.

"ఏం మాట్లాడరేం?...."

"హా ఈజీ మైరూం?" అద్దంలో ముఖం చూసుకుంటూ జారిపోతున్న పమిటను పల్చగా సర్దుకుంది పద్మ: అద్దంలో ప్రతిబింబిస్తూన్న ఆమె యౌవనపు పొంగు అతణ్ణి మరింత మూగవాణ్ణి చేసింది.

"ఎలుకే బంగారంలా గుండే!" అంటూ గిరుక్కున తిరిగి పద్మ కొంటెగా అతని వంక చూసింది.

"ఏం మాట్లాడాలో తెలియడం లేదు." సూటిగా ఆమెవంక చూడలేక పక్కకు చూస్తూ అన్నాడు మధు, అది గ్రహించి పద్మ లోలోపలే నవ్వుకుంది.

"పోనీ వియానో వాయించనా!" అంది పద్మ.

"సరే" నన్నట్టు తలూపాడు మధు

"అయితే రండి" అంటూ పద్మ

(మిగతా రేవ పేజీలో)

అంగరక్షకుడు:

హార్మోన్ల ప్రభావం

పురుషులకూ స్త్రీలకూ శరీర నిర్మాణ వ్యాపారాలలోనే కాకుండా వేష భాషలలోనూ, హావభావాలలోనూ చాలా తేడాలున్నాయి వీటికి ముఖ్య కారణం విశాల గ్రంథులే అని గత వారం తెలుసుకున్నాం.

అంతెందుకూ, పురుషులలోనే అనేక రకాల వారిని మనం చూస్తూ ఉంటాం. కొందరు గంభీరంగా ఉంటారు; కొందరు పిరికి వారిలా ఉంటారు కొందరికి పురుషత్వం ఎక్కువ ఉంటుంది; మరికొందరికి తక్కువ ఉంటుంది అని ఆ యా వ్యక్తులలో తయారయే హార్మోన్లమీద ఆధారపడి ఉంటాయి ఈహార్మోన్లఉత్పత్తిలోని మార్పుల వలే యవ్వనంలో గంభీరంగా ఉన్న పురుషులు వయసు మళ్ళిన తరువాత మెత్తబడటం జరుగుతుంది అలాగే స్త్రీలలో కూడా పిడుచు తనంలోని మార్పువం యవ్వనంలోని స్త్రీత్వం పెత్తనంలో ఉండవు పరిణతగా అత్తమామలకూ పెనిమిటికి అణిగిమణిగి ఉండిన గృహిణి నడి వయసు దాటిన తరువాత గడుసు దేరటం అందరూ గమనించి ఉంటారు!

పురుషులలో పుంస్త్వానికి కారణమైన "ఆండ్రోజన్లు" అనే హార్మోన్లను ఉత్పత్తి చేసే గ్రంథులు వృషణాలు (టెస్టిస్) ఈ బీజాలే పురుష గ్రంథులు వృషణాలు రెండు ఒక తోలు సంచీలో పురుషాంగం వెనకాల ఉంటాయి. ఈ గ్రంథులలో పురుషకణాలూ (స్పెర్మటో జోవా) ('ఆండ్రోజన్లు)' అనేహార్మోన్లూ ఉత్పత్తి అవుతాయి, ఇవి కొంతవరకూ పిట్యూటరీ గ్రంథిమీద ఆధారపడి ఉంటాయి. వృషణాలకుతోడు ప్రొస్టేటు సెమినల్ వెసికిల్స్ అనే పురుషగ్రంథులు మరికొన్ని ఉన్నాయి ఈ మూడింటిలో ఉత్పత్తి అయ్యే రసాలన్నీ ఇంద్రియ వాళం ద్వారా పురుషాంగంలోకి వచ్చి, బయటికి విడుదల అవుతాయి. ఇంద్రియంలో చాలినన్ని దృఢమైన పురుషకణాలుంటేనే గానీ సంతానోత్పత్తికి అవకాశం ఉండదు. ఈ కణాలుమూత్రం నాళిక ద్వారా ప్రయాణం చేసేటప్పుడు మూత్రంలోని ఆమ్లాలు సోకితే అవి తమ శక్తిని కోల్పోతాయి. కాబట్టి ప్రొస్టేటు తయారుచేసే రసం మూత్రనాళపు జారాలతో తడుపుతుంది. ఇంతేకాక సెమినల్ వెసికిల్స్ తయారుచేసే జిగట పదార్థాన్ని పల్చగా చేసే శక్తి దీనికి ఉన్నది.

తల్లిగర్భంలో ఉండే పిండంలో వృషణాలు ఉదరకుహరంలో ఉండి క్రమేణా జననవయసుకానికి క్రిందికి కోలుంచీలోకి దిగుతాయి. ఒక్కొక్కప్పుడు ఈ అవరోహణ క్రమానికి అవరోధం కలగవచ్చు. అలాంటప్పుడు వృషణాలలోని జీవకణాలు పురుషకణోత్పత్తి శక్తినికోల్పోతాయి. రెండు గ్రంథులూ క్రిందికి దిగకడుపులోనే దాగిఉంటే ఆ వ్యక్తికి సంతానం కలిగే అవకాశం ఉండదు. ఒకటి క్రిందికి దిగి మామూలు స్థానంలో ఉంటే సంతానోత్పత్తికి ఆటంక ఉండదు. మా మూలు స్థానంలో ఉన్నప్పటికి కొందరిలో ఇవి కాలవసినన్ని చలన సహితమైన పురుషకణాలను తయారు చేయకపోవచ్చు. ఇది వ్యాధి లక్షణాన్ని సూచిస్తుంది.

కొందరి పుట్టుకనుంచే ఈ గ్రంథులలో దోషాలు ఉండవచ్చు. మరికొందరికి కొన్ని వ్యాధులలో నడిమంతరంగా వంధ్యత్వమో నపుంసకత్వమో వాటిల్లవచ్చు కొందరికి గాయాలవల్ల ఇలాసంభవించ వచ్చు వృషణాలు విదారితమై స్థితికి గురికావచ్చు. లేదా వీటిలో దుర్మాంసాలు పెరగవచ్చు.

ప్రోస్టేటు గ్రంథివల్ల సాధారణంగా వృద్ధాప్యంలో బాధలు కలుగవచ్చు పెత్తనంలో ఇది పెద్దదై దీని లోపలి నుంచీ వెళ్ళే మూత్రనాళంపీద నొత్తిడి కలిగించి మూత్రప్రవాహ

ఈవారం గ్రహబలం

4-8-1963 మొదలు 10-8-1963 వరకు

గ్రహస్థితి

శుక్రుడు సింహంలో రాహువు, కర్కాటకంలో శని, వక్రించి కుజుడు, సింహంలో బుధుడు, తులలో కుజుడు. ధనుస్సులో శుక్రుడు, మకరంలో వక్రించిన మీనంలో గురుడు. మకర, కుంభ మీనాలలో చంద్రుడు

మేషం

(అశ్వని భరణి కృత్తిక 1)

ముఖ్యమైన పనులు వారం ప్రారంభంలో పూర్తి అవుతాయి. ఆదాయ వృద్ధిని గురించి కొంత శ్రమపడినా ఫలితం బాగుంటుంది. శుభకార్యాలకు డబ్బు ఖర్చుచేస్తారు. కోర్టు వివాదాల గురించి దండుగలు పెడతారు. మీ పనులయందు సహాయపడడానికి స్నేహితులు సిద్ధంగా ఉంటారు. ముఖ్యమైన జాబులు వ్రాయడం, ఉంచుకోడం జరుగుతుంది. భూములు కవళ్ళకు ఇవ్వడం వంటి అనుకూలతలు కలుగుతాయి. మీ పలుకుబడిని ఇతరులకు సహాయంకొరకు వినియోగిస్తారు. పాడిపంటలు అభివృద్ధిగా ఉండును. కాంట్రాక్టు పనులలో క్రింది అధికారులవల్ల కష్టనష్టాలు పై అధికారులద్వారా సవరించుకుంటారు. వృత్తివ్యాపారాలు ప్రోత్సాహంగా ఉంటాయి, ఉద్యోగంలో స్థానచలన ప్రయత్నాలు చేస్తారు.

వృషభం

(కృత్తిక 2, 3, 4, రోహిణి, మృగశిర 1, 2)

మీ ఇష్ట సుఖాలలో పాల్గొనే స్నేహితులుంటారు. సంఘకార్యాలలో పాల్గొని గౌరవం పొందుతారు. మీరు ఎదురు చూస్తున్న జాబులు, వార్తలు అందుతాయి. పుణ్యకార్యాలలో పాల్గొంటారు. ప్రయాణాలు చేస్తారు. బంధు శుభకార్యాలలో అధ్వర్యం వహిస్తారు. విద్యాప్రయత్నాలలో భయాందోళనలు తొలగిపోతాయి. ధనముపార్జనకై చేసే ప్రయత్నాలు అనుకూలించును. స్వీకృతి లేఖన్, కమీషన్ జేరాలు లాభించును. చందాలకు, భూములు, గృహములు మరమ్మతులకు డబ్బుఖర్చు చేస్తారు. కుటుంబంలో స్వల్ప అనారోగ్యాలు, భోజన అసౌకర్యం కలుగు మాచవలున్నవి. ఉద్యోగంలో అధికారుల మెప్పుపొందడానికి కృషిచేస్తారు. వృత్తివ్యాపారాల భవిష్యత్తు ఆశాజనకంగా ఉంటుంది.

మిధునం

(మృగశిర 3, 4, ఆరుద్ర, పునర్వసు 1,2,3)

స్నేహితులను పూర్తిగా విశ్వసించి మీకు సంబంధంలేని పనులలో దిగడం మంచిదికాదు. మీ పలుకుబడిని జారి స్వలాభాలకోసం ఉపయోగించుకోడానికి ప్రయత్నాలు చేస్తారు. దైవకృపవల్ల బాటివల్ల వచ్చే హాని వృద్ధులు ముందుగా గ్రహించి జాగ్రత్త పడతారు. ఋణమోచనమో చేసి కుటుంబభర్తలు వైద్యులకు, వకీళ్ళకు ఇవ్వవలసిన మొత్తాలుపర్దు పాటు చేస్తారు. రచయితలకు, సినిమా కళాకారులకు మాతన అవకాశాలు కన్పించును వాహనసుఖం పొందుతారు. బంధువుల శుభకార్యాలలో పాల్గొంటారు వ్యవసాయపు పనులు, కాంట్రాక్టుపనులు చురుకుగా సాగుతాయి. కాలాంతమందు శుభవార్తలందుతాయి, వృత్తివ్యాపారాలు ఉత్సాహంగా నడిచిపోతాయి. ఉద్యోగంలో సంతోషముంటుంది.

కర్కాటకం

(పునర్వసు 2, పుష్యమి, ఆశ్లేష)

మీకు అంగారకుడు మూడింట కార్య సాహసాలు ఇస్తాడు. కార్యసాధనకు కావలసిన పట్టుదల ఉంటుంది. ప్రతికూలతలు పట్టుకుని జయం పొందుతారు. పిల్లల విద్యాభివృద్ధులకు ఆటంకాలు తొలగిపోవును. మీకు విశేషశ్రమ లేకుండా అధికారులవల్ల కావలసిన పనులు పూర్తి అవుతాయి. అగ్రిమెంట్లు కాంట్రాక్టులు పూర్తి అవుతాయి, వారప్రాంతంలో సంతోషవార్తలు, జాబులు అందుతాయి. దస్తావేజులు రిజిస్ట్రేషన్ పూర్తి అవుతాయి. కమీషన్ జేరాలు లాభించును. వ్యవహారాలలో ఉన్నదున్నట్లు స్పష్టంగా మాట్లాడి, ఒకపార్టీ తోఅసూయలు తెచ్చుకుంటారు మీఅంచనాకు మించిన ఖర్చులవుతాయి. గౌరవమర్యాదలు కాగుంటాయి. కుటుంబ ఆనందం పొందుతారు. వృత్తి, వ్యాపారాలలో అనుకోకుండా కొన్ని సమస్యలు ఎదురౌతూ ఉంటాయి. అందువల్ల మామూలు కంటే కొంత శ్రమ అధికంగా ఉంటుంది. ఆదాయంలో లోపం కనిపించక పోయినా ఖర్చులు పెరగడం వల్ల చికాకుపడతారు. అకారణంగా కలహ ప్రసంగాలు వస్తాయి. మానసికంగా స్థిమిత ముండదు. కుటుంబంలో వాగ్వాదాలు రాకుండా చూచుకోండి. పై అధికారులలో ఒకరికి అదిలి మాటలు ఇవ్వబడి చికాకుపడతారు.

సింహం

(మఘ, పుబ్బ, ఉత్తర 1)

ప్రతికూలతలు, ప్రవాహానికి ఎదురీద వలసిఉంటుంది మీ వాగ్దాటికి ఎవరు ఎదుట నిలువలేరు ఎటువంటి మొండి మనిషి అయినా మీరు చెప్పినట్టు చేయవలసినదే. ఆదాయవృద్ధికి మార్గాలు ఆలోచిస్తారు. ఖర్చులు ఎక్కువగా కన్పించినా ఇబ్బందులుండవు. ప్రయాణాలలో గాయాలు తగులకుండా చూచుకోండి. వస్తువులు పోగొట్టుకునే మూడనబున్నవి. దూర దేశం నుంచి మీ కొరకు ఒక విచిత్ర వ్యక్తి వచ్చి కలుసుకుంటాడు. ఆధ్యాత్మిక చింతన పెరుగుతుంది. ఉపకారాలుచేస్తారు మీ శ్రమ ఇతరులకు లాభిస్తుంది. స్థిరాస్తికి సంబంధించిన చిక్కులు విడిపోయి. రాజీకి వచ్చును. పశువుల వృద్ధిచేస్తారు కాంట్రాక్టు పనులకు మనుష్యులను పెంచవలసి ఉంటుంది. ఉద్యోగ వ్యాపారాలు ఉత్సాహంగా సాగుతవి.

కన్య

(ఉత్తర 2,3,4, హస్త, చిత్త, 1,2)

అప్పుడప్పుడు మనోవేదన, శ్రమ ఎక్కువగా కన్పిస్తున్నా కార్యభంగం కలుగదు. ప్రత్యక్ష ఎక్కువగా ఉంటుంది. ఖర్చులను గురించిన ఇబ్బంది ఉండదు. మా అవసరాలకు ఏదో విధంగా చేతికి డబ్బు అందుతుంది. మీకు దగ్గిర బంధువులంటే స్నేహితులు ఎక్కువ అభిమానంగా ఉంటారు. కమీషన్, స్వీకృతి లేఖన్ జేరాలు అప్పటి కప్పుడు పూర్తి అయి లాభాలుచేతికందివట్టు కనిపించడమే కాని ఫలితం మాత్రం ఆలస్యమవుతుంది కార్యావర్గ బంధు గృహాల శుభసంతోషకార్యాలలో పాల్గొంటారు. కుటుంబంలో సుఖం లభిస్తుంది. పిల్లలవల్ల ఆనందం పొందుతారు. కాంట్రాక్టు పనులకు అధికారులు ఆటంకాలు కలుగచేస్తారు. కాని వాటిని నడుపుటు చేసుకుంటారు. వృత్తి వ్యాపారాలు ధైర్యంతో నడుపుతారు. ఉద్యోగ ప్రయత్నాలకూ కొద్ది నిదానం ఏర్పడుతుంది.

తుల

(చిత్త 3,4, స్వాతి, విశాఖ 1,2,3)

మీకుసలుకుబడి గౌరవంపెరుగుతుంది. పది మందిని మెప్పించగలశక్తి పొందుతారు. కాని మీతో కలసి ఒక రిద్దరు వ్యక్తులవల్ల ఒకప్పుడున్న ఉత్సాహం మరొకప్పుడు ఉండదు. వ్యవహారాలలో కాలాన్నిబట్టి నూతన మార్గాలు ఆలోచించవలసి ఉంటుంది. ధన విషయమైన చిక్కులుండవు. లాభాలు చేతికి అందవలసిన మొత్తాలుపర్దు పాటు అవుతాయి. గొప్పవారితో సంప్రదింపులకు ఉత్తరపు దిక్కు ప్రయాణాలు చేస్తారు. బంధువులు. బరువు బాధ్యతలు పెరుగుతాయి. ముఖ్యమైన లాగితాలు, రికార్డులు జారవిడువకుండా జాగ్రత్తపడండి. పితృవర్గ బంధువులలో అనారోగ్యాలు చేయవచ్చు సంగీత సాహిత్యాల యందు అభిరుచి పెరుగుతుంది. వృత్తి వ్యాపారాలలో రకరకాల మనుష్యులతో సంబంధ మేర్పడుతుంది. ఉద్యోగంలో కొత్త ప్రయత్నాలు చేస్తారు.

వృశ్చికం

(విశాఖ 4, అనూరాధ, జ్యేష్ఠ)

దైవబలంగా వచ్చే మార్పులు మిమ్ములను ఇరకాటంలో పెడతాయి. మీరు అవసరంగా ఎప్పుడో మాట్లాడిన మాటలు ఇప్పుడు రుజువు చేయవలసి వస్తుంది. వాటిని సవరించుకోడానికి కొద్ది అబద్ధాలు చెప్పుతారు. ధన విషయమైన ఇబ్బందు లుండవు. బంధు మిత్రులను గురించిన ఖర్చులు ఎక్కువగా ఉంటాయి అప్పుడప్పుడు కుటుంబంలో ఉద్రేకం తెచ్చుకుని విసుగుదల చెందుతారు భోజన వసతులు విశాలానికి అమరవు. అధికారులతో మీకు కావలసిన పనులు చేయించుకుంటారు. స్వీకృతి లేఖన్ లో నష్టంరాదు స్త్రీల వల్ల ఉపకారాలు పొందుతారు. సంఘ కార్యాలలో పాల్గొంటారు. పాడి పంటలు సమృద్ధిగా ఉంటాయి. ఉద్యోగ వ్యాపారాలలో మీ ధైర్యం కొంత వరకూ పనిచేస్తుంది.

ధనుస్సు

(మూల,పూర్వాషాఢ ఉత్తరాషాఢ)

మీరు తలపెట్టిన పనులు ఒక ప్రక్కన జరుగుతూఉన్నా మధ్యమధ్య కొన్ని సమస్యలు ఎదురౌతూ ఉంటాయి. అందువల్ల మామూలు కంటే కొంత శ్రమ అధికంగా ఉంటుంది. ఆదాయంలో లోపం కనిపించక పోయినా ఖర్చులు పెరగడం వల్ల చికాకుపడతారు. అకారణంగా కలహ ప్రసంగాలు వస్తాయి. మానసికంగా స్థిమిత ముండదు. కుటుంబంలో వాగ్వాదాలు రాకుండా చూచుకోండి. పై అధికారులలో ఒకరికి అదిలి మాటలు ఇవ్వబడి చికాకుపడతారు. ఖర్చులు ఎక్కువగా కన్పించినా ఇబ్బందులుండవు. ప్రయాణాలలో గాయాలు తగులకుండా చూచుకోండి. వస్తువులు పోగొట్టుకునే మూడనబున్నవి. దూర దేశం నుంచి మీ కొరకు ఒక విచిత్ర వ్యక్తి వచ్చి కలుసుకుంటాడు. ఆధ్యాత్మిక చింతన పెరుగుతుంది. ఉపకారాలుచేస్తారు మీ శ్రమ ఇతరులకు లాభిస్తుంది. స్థిరాస్తికి సంబంధించిన చిక్కులు విడిపోయి. రాజీకి వచ్చును. పశువుల వృద్ధిచేస్తారు కాంట్రాక్టు పనులకు మనుష్యులను పెంచవలసి ఉంటుంది. ఉద్యోగ వ్యాపారాలు ఉత్సాహంగా సాగుతవి.

మకరం

(ఉత్తరాషాఢ2,3,4 శ్రవణం ధనిష్ఠ1,2)

ముఖ్యంగా యీ వారంలో ధనాదాయ మార్గాలు తీసుకుతారు. స్వీకృతి లేఖన్ కూడా కొంతవరకు లాభిస్తుంది కాంట్రాక్టు పనులు చురుకుగా సాగిస్తారు బంధువుల మీదవల్ల ఉపకారాలుపొందుతారు వెనకాల పేళనగా మాట్లాడుతారు దేవతా కార్యాలకు దానధర్మాలకు డబ్బు ఖర్చు చేస్తారు అధికార వర్గంలో మీ మాటకు విలువ పెరుగుతుంది. మీతో కక్షలు సాధిస్తున్న ఒక దాయాదిని భగవంతుడు శిక్షిస్తాడు. మీరు ఉండ బట్టలేక అటువంటి వారి సహాయానికి పరుగెత్తుతారు. కుటుంబంలో ఆనందం ఉంటుంది విందులకు ఆహ్వానాలు వస్తాయి. వ్రాత కోతలు కోర్టు కచేరి పనులు పూర్తి అవుతాయి. వ్యాపార వృద్ధి ప్రయత్నాలు చేస్తారు ఉద్యోగంలో గౌరవముంటుంది.

కుంభం

(ధనిష్ఠ3 4శతభిషం పూర్వాభాద్ర1,2,3)

మీరు సానుభూతిపరులు ప్రోత్సాహంతో పెద్దపనులు తలపెడతారు. ధన సహాయం కూడా లభిస్తుంది మీరుకూడా మీకు ఉపకారం చేసినవారికి, మాటసహాయంతో కృతజ్ఞత చూపుతారు. రాజకీయాలకు ప్రస్తుతం అంటీ ముట్టకుండా ఉండడం మంచింది. మీ భ్రాతృవులకు ఇబ్బందులు వస్తాయి. పిల్లల ఆరోగ్యం వారి నడతను గురించి ఆందోళన పడతారు. కుటుంబంలో ఇతర విధమైన బాధలుండవు మిమ్ములను ఉద్రేకపరచడానికి ఒకరిద్దరు ప్రయత్నిస్తారు కాని వారి ప్రయత్నాలు మీ సహన శక్తివల్ల విఫలమవుతాయి. స్థిరాస్తి కొనడం అమ్మడం లాభిస్తుంది. పరిశ్రమలకు, యంత్రసామాగ్రికి సంబంధించిన కార్యాలకు, అధికారుల సహాయ మందుతుంది. ఉద్యోగంలో మార్పు ఆలోచనలు చేస్తారు.

మీనం

(పూర్వాభాద్ర4 ఉత్తరాభాద్ర, రేవతి)

మీరు అనేక ఆలోచనలు చేస్తారు. అందుకు మిత్రులు ప్రోత్సాహంచేస్తారు క్రియకు వచ్చేటప్పటికి మీ కాళ్ళ మీద మీరు నిలబడ వలసి వస్తుంది. అందువల్ల వృథా కాలయాపన చేయకుండా మీ చేతనైన పనిని ఆచరణలో పెట్టడం మంచిది. సాహిత్య కృషికి సదవకాశాలు కన్పించును. భూముల విషయములో సరిహద్దు తగాయిదాలు, వౌకర్లను గురించిన చిక్కులురాకుండా జాగ్రత్త పడండి కాంట్రాక్టు పనులు, కాలవై పరిశ్రమాన్ని బట్టి మందంగా నడుచును. ఆదాయంలో మార్పులుండవు, కుటుంబ ఖర్చులు. పిల్లలను గురించిన ఖర్చులు పెరుగుతాయి. భాగస్తులను, దాయాదులను నమ్మకండి. వ్యాపారంలో ధైర్యం చేసి పెట్టుబడులు పెంచే సమయంకాదు. ఉద్యోగంలో లోగడ కంటే పరిస్థితులు మెరుగుగాకన్పిస్తాయి.

మీ ప్రశ్నకు జవాబు

వై. మా. ప్రే. నాథ్ (శికింద్రాబాద్) విశాఖ 4పాదం. గొప్పవిద్యతోపాటు సంగీతం లలిత కళలయందు కూడా ప్రావీణ్యత ఉండును.

బొ. వ (అత్మకూరు) మీరు సూచించిన పుట్టుమచ్చవల్ల కుటుంబంలో ధన వృద్ధి కలుగు.

శ. కు (జగిత్యాల) యోగజాతకమగుటచే బాలారిష్టములు ఉండును. నవంబరునుండి బాగు అవుతుంది.

స. సాం (సూర్యాపేట) మీ 20 వయసులో వివాహప్రాప్తి.

అ. కృ (హైదరాబాద్) యంత్రములకు సంబంధించిన వ్యాపారములు లాభించును.

బం. ల. శ్రీరా (నిజామాబాద్) ప్రస్తుత మనస్తాపాలు కాత్కాలికం. మీకు రావలసిన సిబ్బాత్తి వెంటనే వస్తుంది.

కొ. సు (సుల్తాన్ బజారు) మీకు గృహము దక్కుతుంది తనిలో ఇబ్బు. పైవేంకటేశ్వరం విక్రయించి లాభంచేసుకుంటారు.

పై. మ. వి (హనుమకొండ) ప్యానవు తుంది.

కో. (శ్రీ) (చుడిబజార్) మీ అన్నయ్య "జి" పెరుతోగల బస్తీలో సుఖముగా ఉన్నారు, పై సంవత్సరం ప్రారంభంలో ఉద్యోగ ప్రాప్తి.

పా. సు. శ (నల్లకుంట) గ్రాడ్యుయేషన్ పూర్తి అవుతుంది. కమ్యూనియల్ డిపార్టు మెంట్లలో ఉద్యోగం దొరుకుతుంది.

బ. కి రా (కరీంనగర్) ముందు చదువు యందు శ్రద్ధ వహించండి తరువాత వివాహయోచన చేయవచ్చు.

వి. వెం. వ (శికింద్రాబాద్) పోలీసు, మిలిటరీ డిపార్టు మెంట్లలో ఉద్యోగం దొరుకును.

క. వ. మో. రె (కేశవరం) మీకు విద్యాయోగమున్నది. శ్రద్ధవహించండి.

అ. మ. రె (పాలస్థ ఆబాద్) ఇంకొక సంతానం సూచించా ఉన్నది.

వి. కృ. చా (ఎర్రమంజిల్) మూడు మాసాలలో మీ కోరిక నెరవేరును.

కె. ల. నా. గు (ఇసాదుయా బజారు) దసరా నుండి యోగ ప్రారంభం.

అ. శి. సు (పవరుపేట) మీకు పెద్దలు నిర్ణయించినవివాహం పై సంవత్సరం జరుగుతుంది అనవసరపు ప్రయత్నాలవల్ల అవమాన పడతారు.

జా. కె. (మహబూబ్ నగరం) చదువు సాగుతుంది.

ఎస్. కి. రా. (అస్మా కాస్ పేట) వ్యాపారంలో లాభపడతారు భాగస్థులలో ఒకరు విడిపోయే సూచనలున్నవి.

మూ. రా. ర (శికింద్రాబాద్) సంవత్సరాది లోపల కుటుంబ పరిస్థితులు పూర్తి అగును. తొందరపడకుండా నిదానంతో వ్యవహరించండి.

మీ ప్రశ్న

మా దైవజ్ఞులను మీ భవిష్యత్తు గురించిన ఒక ప్రశ్నకు జవాబు ఇచ్చుటకు ఏర్పాటు చేసినాము ఈ క్రింది వివరములతో ఈ కూపను పంపినంతట జవాబుకు ఎదురు చూడవచ్చును.

పూర్తి పేరు ....
ప్రశ్న ....
పుట్టిన స్థలము పేరు ....
సమయము ....
పుట్టిన తేదీ ....
నివాసము ....

సరిహద్దు ఉల్లంఘనలు- తర్వాత చైనా బెదరింపులు

1962 నవంబరు 21-22 నిశీరాత్రి చైనా యుద్ధ విరమణ ప్రకటించింది! "సరిహద్దు సంఘర్షణను ఆపేసి చైనా—ఇండియా సరిహద్దు సమస్యను శాంతియుతంగా పరిష్కరించటమే" ఆ యుద్ధ విరమణ లక్ష్యమని ప్రకటించింది, అయితే "ఆత్మ రక్షణ కొరకు తిప్పికొట్టుతాము" అన్న బెదరింపుగూడా దానిలో వుంది, ఈ "ఆత్మరక్షణ" అన్న ఈ వంక పెట్టుకొనే చైనా పెలాది సైనికులతో పెద్ద పెట్టున దండయాత్రలు జరిపి పేలాది చదరపు మైళ్లు భారత భూభాగాన్ని ఆక్రమించింది.

చైనా ప్రధాని శ్రీ చౌ ఎన్ లాయ్ 1962 నవంబరు 28న భారత ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూకు వ్రాసిన లేఖలో "చైనా ప్రభుత్వం తొలి చర్యలను యుద్ధ విరమణ తీసుకోవాలని నిశ్చయించి అయితే భారతదేశం గూడా అదే సమయంలో అట్టి చర్యలను తీసుకోవాలనే నిబంధన పేదీలేదు" అని వుంది అయితే" చైనా ఒక్కటే తన సరిహద్దు రక్షకులను 20 కిలోమీటర్లు వెనక్కు ఉపసంహరించుకున్నంత మాత్రాన ఉభయ పక్షాల సాయుధ బలాల మధ్య పోరాటం వుండదని దూఢిగా చెప్పలేము అంతేగాక సరిహద్దు పోరాటాలు సంభవించకుండా అది అరికట్టలేదు, పైపెచ్చు భారతదేశం సహకరించి నిరాకరిస్తే అమలు పరచబడిన యుద్ధ విరమణ గూడా తారు మారు కావచ్చు. "అని శ్రీ చౌ మరుతణంలో బెదరించాడు. ఒకే లేఖలోవున్న ఈ రెండు ప్రకటనలు ఒకదాని కొకటి పొంతనలేని వ్యతిరేకమైనవి.

భారత ప్రభుత్వం యుద్ధ విరమణకు ఒప్పుకుంటుందా, లేదా; 1959 నవంబరు 7 అధీన రేఖనుండి 20 కిలోమీటర్లు వెనక్కు తగ్గటానికి సమ్మతిస్తుందా లేదా ఉభయ పక్షాల కాలూకు సాయుద బలాల" ఉపసంహరణ ప్రతిపాదన తనికీ కేంద్రాల యేర్పాటు యుద్ధంలో పట్టుకొన్న సిబ్బందిని తిరిగి యిచ్చివేయటం వీటికి సంబంధించిన విషయాలను చర్చించటానికి గాను ఉభయ పక్షాల సమావేశ మవటానికై సమ్మతిస్తుందా లేదా ఈ మూడు ప్రశ్నలకు అవును లేక కాదు, అన్న సమాధానం ఏదో ఒకటి యివ్వవలసిందనిచైనా ప్రభుత్వం 1962 డిశంబరు 1వ తేదీగలతన మెమొరాండంలో నిరంకుశత్వ ధోరణిలో అడిగింది.

1962 డిశంబరు 30వ తేదీన శ్రీ నెహ్రూ ప్రాసిన లేఖను మాచిస్తూ ప్రధాన చౌ ఎన్ లాయ్ 1962 డిశంబరు 30వ ప్రాసిన లేఖలో యిరు దేశాల మధ్య విభేదాలను శాంతియుతంగా పరిష్కరించటానికై" ఉభయ దేశాలకు సమ్మతమైన విధానాన్ని కనిపెట్టటానికి మీరే చేసిన ప్రయత్నాన్ని నేను ప్రశంసిస్తాను" అనివుంది. ఉభయ దేశాల మధ్యవున్న విభేదాలను శాంతియుతంగా పరిష్కరించుకోటానికి ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ 1962 డిశంబరు 1వ ప్రాసిన లేఖలో ఐదు సూత్రాలను వివరించారు. అవేవంటే

1. "మన విభేదాలను శాంతియుతంగా పరిష్కరించుకోటానికి తగిన వాతావరణాన్ని" సృష్టించటం,

2. "శాంతియుత చర్చలు, సంప్రదింపుల ద్వారా స్నేహ మార్గాన మన విభేదాలను" పరిష్కరించటం. "అలా పరిష్కరించుకోలేకపోతే మన విభేదాలను తొలగించు కోటానికిగాను అనుసరించ వలసినట్టి ఉభయులకు సమ్మతమయే శాంతియుత విధానిని గురించి మనం యోచిద్దాము"

3. "ఇటీవల సంఘర్షణలో ముందుకుచొచ్చుకు పోగల్గినంత మాత్రాన ఏ పక్షంవారు గూడా యితరులచే తమ కోరికను బలవంతంగా నమ్మకంచేయటానికి ప్రయత్నించరాదు"

4. "చర్చలు, సంప్రదింపులకుగాను సూచించబడే ఆరంభపు క్రియా కలాపాలు ఉభయ పక్షాల మర్యాద, గౌరవం, ఆత్మ గౌరవానికి తగినవిగా వుండాలి.'

5. "ఈ యేర్పాట్ల వలన సరియైన సరిహద్దు రేఖ విషయంలో ఏ పక్షంవారి వాదనకు నష్టం కలుగరాదు",

"1959 నవంబరు 7వ తేదీనాటి అధీన రేఖకు వెనగ్గా పైన్యాలను ఉపసంహరించు కోవాలని చైనా చేసిన సూచన పైన ఉదహరించ బడిన సూత్రాలకు అనుగుణంగా లేనందున శ్రీ నెహ్రూ 1962 సెప్టెంబరు 30కి పూర్వం ఉన్న పరిస్థితి నైనా తిరిగి ఏర్పాటు చేసి, ఆ విధంగా శాంతియుత విధానాల అనుసరణకు అవసరమైన వాతావరణాన్ని సృష్టించాలన్న" భారతదేశపు ప్రతిపాదనను తిరిగి సూచించారు,

చైనావారు ఈ శాంతి పాఠాలను వల్లిస్తున్న సమయంలోనే చైనా సాయుధ బలాలు భారతదేశపు అంతరిక్ష సరిహద్దులనే అతిక్రమించటమేగాక భారత ప్రాంతంగా చైనా యేతలంచిన్న భూభాగంపై గూడా దండయాత్రలుజరుపుతూ వచ్చాయి.

1962 నవంబరు 21న చైనా హెలికాప్టర్లు టిబెట్—భూటాన్ సరిహద్దును దాటి కునావరకు వచ్చి, అక్కడనుంచి తిరిగి టిబెట్ లోకి వెళ్లిపోయాయి తిరిగి 1962 నవంబరున 22న చైనావారి జెట్ విమానాలు భూటాన్‌లో వింగ్లీపైన కనిపించాయి పారో దిళలో ఆ విమానాలు ఎగిరి వెళ్ళాయి. భూటాన్ ప్రభుత్వం తరపున భారతదేశం, చైనా విమానాలు భూటాన్ ఆకాశ సరిహద్దులను తరచు అతిక్రమిస్తున్నందుకు చైనాకు తీవ్రంగా నిరసన తెలిపింది. చైనా వారు 1962 అక్టోబరు 14వ తేదీ లేఖలో పేర్కొంటూ, భూటాన్ ఆకాశ సరిహద్దులను అతిక్రమించడం అన్నది పదీ లేదని చెప్పినా, యివి జరుగుతుతే వచ్చాయి.

1962 డిశంబరు 10వ సాయంత్రం 5.30 గంటలకు చైనావారి రెండు ఇంజన్ల జెట్ విమానం ఒకటి భారత భూభాగంలో భాబూబా మీద ఎగురుతూ కనిపించింది. ఆ విమానం బాబుబా నుంచి ఈశాన్య దిశలో 0 45 రిమానైపు వెళ్ళుతున్నది.

"చైనా సైన్యాలు....యుద్ధ విరమణను ఉల్లంఘిస్తున్నాయి. 1962 నవంబరు 21 నుంచి భారతీయ గస్తీ బృందంపై చైనా సైన్యాలు తుపాకులు ప్రేల్చటం చాలాసార్లు జరిగింది అని భారతదేశం 1963 జనవరి 9వ చైనాకు తెలిపింది.

చైనా ప్రభుత్వం తన 1963 మార్చి 2 లేఖలో భారత ప్రభుత్వానికి ఇలా తెలియజేసింది:—1960 ఫిబ్రవరి 28 కల్లా చైనా సరిహద్దు రక్షకులు సరిహద్దు అంతటా గూడా (అంటే వారి 1959 నవంబరు 7నాటి అధీన రేఖ నుంచి) ఉపసంహరించుకున్నారు,

(20 కిలోమీటర్లు....)యుద్ధ విరమణ యేర్పాటును గురించి చైనా, భారతదేశానికి వివాదంవున్న నాలుగుప్రాంతాలను. అంటే లెహాంగ్ (థగ్లా రిడ్జి) లాంగ్జూ) ప్రాంతం తూర్పు విభాగంలో మధ్య విభాగంలో ఉత్తర కారాకోరోటి) పశ్చిమ విభాగంలో భారతదేశం ఒకప్పుడు బలమైన 43 సైనిక కేంద్రాలను యేర్పాటు చేసిన్నట్టి చైనా అదనంగా సైనిక కేంద్రాలను యేర్పాటు నినినట్టి ప్రాంతాలను.... ఖాళీచేయటానికి చైనా ప్రభుత్వం నిశ్చయించింది. చైనా సరిహద్దు రక్షకులను ఉపసంహరించుకున్న తర్వాత అక్కడ సివిల్ తనిఖీ కేంద్రాలను యేర్పాటు చేయరాదని గూడా చైనా ప్రభుత్వం నిశ్చయించింది "1959 నవంబరు 7 నాటి అధీన రేఖ వెంట చైనా వైపునవున్న 20 కిలోమీటర్ల ప్రాంతంలో చాలా స్థావాలలో సివిల్ తనిఖీ కేంద్రాలను" చైనా యేర్పాటు చేసందని అదే లేఖను బట్టి తెలుస్తుంది, ఈ కేంద్రాలు మొత్తం 26 వున్నాయి. వీటిలో 16 మార్చు విభాగంలోను. 8 మధ్య విభాగంలోను 7 పశ్చిమ విభాగంలోను యేర్పాటు చేయబడినాయి. యుద్ధ విరమణ యేర్పాట్లను గురించివివాదం వున్నప్రాంతంలో భారతదేశం ప్రవేశించకుండా అక్కడ రెచ్చగొట్టకుండా వున్నంత కాలంవరకూ చైనా భారతదేశ సరిహద్దు పరిస్థితి....తిరిగితిప్రరూపం దాల్చదు"అని "భారతదేశపు ఆత్మగౌరవం, పరువు ప్రతిష్టల యెడల గౌరవం" ప్రదర్శిస్తూనే అదే లేఖలో తెలువబడింది.

"యుద్ధ విరమణ యేర్పాట్లనుగురించి వివాదం వున్న నాలుగు ప్రాంతాలను చైనా "ఖాళీ చేసింది అని 1963 మార్చి 2న భారత ప్రభుత్వానికి చైనా పంపిన లేఖ ద్వారా తెలియ బడింది అని 1963మార్చి 3న. అంటే ఆ మర్నాడు చైనా ప్రధాని చౌఎన్ లాయ్ శ్రీ నెహ్రూకు లేఖ వ్రాస్తూ దానిలో చెప్పాడు అయితే ఈ మాట నిజంకాదు. ఆ నాలుగు ప్రాంతాలను ఖాళీ చేయాలని (మనం నమ్మాలన్న భావంతో శ్రీ చౌ లేఖలో తెలుపబడినటు, వాటిని నిజంగా ఖాళీ చేయలేదు) చైనా సరిహద్దు రక్షకులను ఉపసంహరించుకున్న తర్వాత అక్కడ సివిల్ తనిఖీ కేంద్రాలను యేర్పాటు చేయరాదని చైనా ప్రభుత్వం నిశ్చయించింది. అని పైన సూచించబడిన ఆ లేఖలో వుంది.

చైనా, భారతదేశం సరాసరి సంప్రదింపులు జరపటం విషయమై చైనా ప్రభుత్వం చెప్పేదానిలో మార్పేమీ లేదు. అయితే భారతదేశక తన అవసరాలను బట్టి అట్టి సమావేశాలకుగాలూ సిద్ధంకాకపోతే, ఓర్పుతో వేచి వుండడానికి చైనా ప్రభుత్వం యిష్టపడుతున్నది. అని గూడా చైనా ప్రధాని చెప్పారు.

శ్రీ చౌ ఎన్ లాయ్ కి శ్రీ నెహ్రూ 1963 మార్చిలో వ్రాసిన లేఖలో యిలావుంది. శాంతియుత పరిష్కారం పట్ల చైనా ప్రభుత్వానికి సదుద్దేశం వున్నట్లయితే అదిగూడా భారత ప్రభుత్వం వల్లనే కొలంబో సమావేశ ప్రతిపాదనలను ఎలాంటి సంకోచాలు లేకుండా సమ్మతించాలి.... ఈ నాలుగు ప్రాంతాలకు సంబంధించినంతవరకు కొలంబో సమావేశ ప్రతిపాదనల విషయమై భారత ప్రభుత్వానికి ఎట్టి వివాదము లేదు. పరైనా వివాదమంటూ వుంటే అది కొలంబో సమావేశ ప్రతిపాదనలపట్ల సంకోచాలు పెట్టుకొని చైనా ప్రభుత్వం ఆ రాజ్యాలలో లేవదీసిన పేచీయే అయివుంటుంది ఈ సంకోచాలను విడనాడినట్టయితే భారతదేశం చైనా సరాసరిన చర్చలు సంప్రదింపులు జరిపి, థగ్లారిడ్జి ప్రాంతంలోను, మధ్యవిభాగంలో లాంగ్జూలోను యుద్ధవిరమణయేర్పాట్లనుమధ్య విభాగం వస్తుతస్థితి యథాతథంగా వుంచటాన్ని కొలంబో సమావేశ ప్రతిపాదనలలో సూచించినట్లు పశ్చిమ విభాగంలో 20 కిలోమీటర్ల నిష్పైనిక మండలంలో ఉభయ పక్షాలవారు సివిలియన్ కేంద్రాలను యేర్పాటు చేయటాన్ని నిశ్చయించ వచ్చును.

శ్రీ చౌ ఎన్ లయ్ 1963 ఏప్రిల్ 20వ శ్రీ నెహ్రూకు వ్రాసిన లేఖలో, భారత ప్రభుత్వం "అధర్మ పద్ధతిని"

(మిగతా 8వ పేజీలో)



బంకమన్ను ఇసుక తగు పాళ్ళలో కలిపి ఆ మిశ్రమంతో బొమ్మలుచేసి నీడలో ఆరబెట్టి ఆ మీదట ఆవంలో కాల్చి గట్టిపడేలా చేసేవారు ఈ కళ ఆంధ్రప్రదేశ్‌లో ప్రాచీనకాలంలో వెల్లివిరిసిందగా దానికి సాక్ష్యమై అవశేషాలను ఈ చిత్రంలో చూడవచ్చు. ఈ కళాఖండాలు యెలేశ్వరం వద్ద త్రవ్వకాలలో లభించాయి.

చిగురించిన విలువలు

(4వ పేజీ తరువాయి)

అతడి మరో గదిలోకి తీసుకు పోయింది. పద్మ పియానో ముందు స్టూలు మీద కూర్చుని రీడ్లు నొక్కుతున్నది. ఆ పక్కగా చూస్తూ నిలుచున్నాడు మధు.

"బ్యూటి ఫుల్ ఫిగర్" అతని సళ్ళాంగాలూ ఒక్కసారి నిశాదం చేసి వట్టయింది.

పద్మ వయస్సులాగా, పద్మ చనువూ, పద్మ కంఠంకూడా ఆకర్షకంగా వే ఉన్నాయి. ఆ మధురగానంలో పరవశాలుభూతి పొందాడు మధు. ఇంతలో "పద్మా—పద్మా" అన్న కేకలతో పియానో "వాద్యం ఆగిపోయింది. మధు జాన్యాస్థృతిలోకి వచ్చాడు.

"మాడాడీ వచ్చాడు—రండిపోదాం" అని బయలు దేర దీసింది పద్మ. తొందరపాటు సూచిస్తూ బలంగా మధు చేతిని పట్టుకొని, ఒకసారి కళ్లల్లోకి చురుక్కున చూసి, చరచరా లాక్కు వెళ్ళింది. ఆమె రొమ్ము లాతని జబ్బలను ఒరుసుకున్నాయి మధులో ఏదో తెలియని కంగారు కలిగింది

"ఎక్సక్యూజ్‌మీ మిస్టర్ మధూ... అర్జంటుగా వెళ్ళి రావల్సి